క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

సిరికొండ: మండలంలోని నారాయణ్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో సిడాం జైవంత్, కుంరం రాము, అక్క భూమేష్, సూర్యభాన్, రవీందర్, రాము కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, రఘురాం, ఇమామ్, రషీద్, పెందుర్ అనిల్, జింక మల్లేష్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం

ఇచ్చోడ: మండలంలోని భీమన్నగుట్టలో గురువారం ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. హెల్త్‌అసిస్టెంట్ రాథోడ్ కైలాస్ మాట్లాడుతూ.. కలుషిత నీటిని తాగవద్దన్నారు. బోరు బావి నీటిని మాత్రమే తాగడానికి ఉపయోగించుకోవాలని సూచించారు. మలేరియా, డయేరియా, డెంగ్యు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బీజేపీ సమావేశం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు రమేశ్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశంలో ఘర్‌ఘర్ తిరంగా కార్యక్రమంపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్: వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పరిషత్ జిల్లా అధ్యక్షుడు మెస్రం జంగు, జిల్లా కార్యదర్శి నర్సింగ్ రావు గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని వినాయక చౌక్ వద్ద మడావి తుకారం స్మారక కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో 9వ బ్యాచ్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. 7 నుంచి 14 వరకు అడ్మిషన్ తీసుకోవాలన్నారు. వివరాలకు 95737 98228 సంప్రదించాలని కోరారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన

తలమడుగు: మండల కేంద్రంలో డబ్ల్యాడబ్ల్యూఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రైతులకు సేంద్రియ ఎరువులపై గురువారం అవగాహన కల్పించారు. క్రిమిసంహారక మందులతో భూమి సారవంతం కోల్పోతుందన్నారు. సేంద్రియ రైతుకు ఖర్చు తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యం పెంపొందించవచ్చన్నారు. రసం పీల్చు పురుగులు, లద్దె పురుగు, పెను బంక వాటిని నివారించవచ్చాన్నారు. కార్యక్రమంలో అంకిత, పావని, రైతులు పాల్గొన్నారు.

పరామర్శ

బోథ్: మండలంలోని పిప్పలదరి గ్రామంలో అగ్ని ప్రమాదంలో గాయపడిన వారిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో గురువారం పరామర్శించారు. రిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడి, వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, స్వామి, రాథోడ్ సజన్, తిరుమల్ గౌడ్, శ్రీరామ్ నాయక్, చంద్రమోహన్, కేదారేశ్వర్ రెడ్డి ఉన్నారు.

మరుగుదొడ్లు నిర్మించండి

బోథ్: సొనాల మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించాలని బీజేపీ నాయకుడు కచ్చకాయల హరీశ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ప్రతి పల్లెల్లో మరుగుదొడ్లు నిర్మించామని ప్రభుత్వం గొప్పలు చెబుతుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. స్పందన లేదన్నారు.

వాగు దాటి వైద్యం అందించి..



వాగుదాటి బారిక్‌రావుగూడకు వెళ్తున్న వైద్యసిబ్బంది

నార్నూర్: నార్నూర్ మండలంలోని మల్లెంగి పంచాయతీ పరిధి బారిక్‌రావుగూడకు వెళ్లాలంటే వాగు దాటి వెళ్లాలి. గాదిగూడ మండలం ఝరి పీహెచ్‌సీ పరిధిలోని మలేపూర్ సబ్ సెంటర్ పరిధిలో బారిక్‌రావుగూడ ఉంది. గురువారం వైద్యసిబ్బంది గ్రామస్తుల సహకారంతో వాగుదాటి గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హెల్త్ సూపర్‌వైజర్ అడే సంజీవ్, ఏఎన్‌ఎం చంద్రకళ, హెచ్‌ఏ వినోద్, ఆశ కార్యకర్త మోతుబాయి, లక్ష్మీబాయి తదితరులు ఉన్నారు.

డ్రెయినేజీ శిథిలం.. రోడ్డుపై జలం



జైనథ్: మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలోని డ్రెయినేజీ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. మరమ్మతులకు చేయకపోగా.. గత కొన్ని నెలలుగా పూడిక తీయడం లేదు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

అలంకారప్రాయం.. అంగన్‌వాడీ కేంద్రం



సాత్నాల: మండలంలోని కెనాల్ మేడిగూడ అంగన్‌వాడీ కేంద్రం గత కొన్ని నెలలుగా నిర్వాహకులు లేక మూతపడింది. దీంతో అంగన్‌వాడీ కేంద్రం నిరుపయోగంగా మారింది. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రాథమిక విద్య బోధన, ఆరోగ్య నిర్వహణ సేవలు అందడం లేదని ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి అంగన్‌వాడీ టీచర్, ఆయాను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎంను కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



సీఎంతో రేవంత్‌రెడ్డితో నాయకులు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో గల సీఎం నివాసంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో కలిశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ రాజు యాదవ్‌లు ఉన్నారు.

ఆదివాసీ దినోత్సవానికి తరలిరండి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: గొండ్వాన పంచాయతీ రాయిసెంటర్ వ్యవస్థ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండల కేంద్రంలో ఈనెల 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలని రాయిసెంటర్ జిల్లా మేడి మెస్రం దుర్గు అన్నారు. గురువారం మండలంలోని గిన్నెర గ్రామంలో రాయిసెంటర్ సార్‌మేడి, గ్రామ పటేల్, గ్రామ పెద్దలతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావ్, రాయిసెంటర్ జిల్లా సలహాదారుడు కుంర విఠల్‌రావ్ పాల్గొన్నారు.

పుట్టిన అరగంటలోపే ముర్రుపాలు పట్టాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, మెడికోలు

ఆదిలాబాద్‌టౌన్: పుట్టిన అరగంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో వైద్యులు, మెడికోలు, నర్సింగ్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. తల్లిపాలలో పోషక విలువలు ఉంటాయని, ఆరు నెలల్లోపు పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలు తాగించాలని సూచించారు. ఎస్‌ఎం సీయూ ఇన్‌చార్జి అనంత్‌రావు, వైద్యులు హేమలత, మెడికోలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థి ఎంపిక



జాకేశ్‌ను సత్కరిస్తున్న కోరెడ్డి పార్థసారథి

బజార్‌హత్నూర్: మండలంలోని జాతర్ల గ్రామంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల క్రీడాకారుడు కోట్నక్ జాకేశ్ ఈనెల 4, 5న హన్మకొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి జావెలిన్‌త్రో క్రీడా విభాగంలో గోల్డ్‌మెడల్, ట్రయథ్లాన్ క్రీడా పోటీల్లో బ్రోంజ్ మెడల్ సాధించి, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. దీంతో కోట్నక్ జాకేశ్‌ను, అతని తండ్రి కోట్నక్ జంగును గురువారం జాతర్ల ఆదర్శ క్రీడా పాఠశాల ఆవరణలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడాల అభివృద్ధి అధికారి కోరెడ్డి పార్థసారథి, ప్రధానోపాధ్యాయులు కిషన్‌రెడ్డి, ఉపాధ్యాయులు మడవి కృష్ణరావ్, మెస్రం భూమ్మన్న, పీడీ మోహన్‌సింగ్ పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసమే షీటీం



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

బోథ్: మహిళల రక్షణ, భద్రత కోసమే ప్రభుత్వం షీటీంను ఏర్పాటు చేసిందని షీటీం ఏఎస్సై సుశీల తెలిపారు. గురువారం సొనాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఆకతాయిలు వేధిస్తే 100కు డయల్ చేయాలన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, కానిస్టేబుల్‌లు మోహన్, మహేశ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందింది. మహారాష్ట్రలోని కిన్వట్ తాలుకా జెండాగూడకు చెందిన దేవాలే రాధిక (27) వ్యవసాయ కూలీ భార్యభర్తల మధ్య గొడవ కారణంగా బుధవారం ఉదయం పురుగుల మందు సేవించింది. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తీసుకురాగా.. రాత్రి మృతి చెందినట్లు టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

రాజ్‌గోండ్ సేవా సమితి డివిజన్ అధ్యక్షుడిగా విశ్వేశ్వర్

బోథ్: రాజ్‌గోండ్ సేవా సమితి బోథ్ డివిజన్ అధ్యక్షుడిగా దుర్వ విశ్వేశ్వర రావు, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉయిక లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావ్ వారికి నియామక పత్రం అందజేశారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడతామని వారు పేర్కొన్నారు.

పాఠశాలలో సౌకర్యాలు కల్పించండి

బోథ్: మండలంలోని కనుగుట్ట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిశారు. పాఠశాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు బుచ్చన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభం

బోథ్: సొనాల మండల కేంద్రంలోని రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతామయని ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ అన్నారు. ప్రస్తుతం టెండర్లు సాగుతున్నాయని, టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయన్నారు. కాగా గురువారం రోడ్లు, భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్‌ను హైదరాబాద్‌లోని సెక్రటేరియేట్‌లో కలిశారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

ఆదిలాబాద్‌టౌన్: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, భగవాన్‌దాస్‌లు అన్నారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని ద్వారకానగర్‌లో గల విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల చిన్నారులకు ఆట వస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రకాష్, బండారి దేవన్న, అన్వర్ అలీ, కరీమ్ అలీ, స్వప్న పాల్గొన్నారు.

నేడు అడణేశ్వర జయంతి మహోత్సవం

ఆదిలాబాద్‌టౌన్: శ్రీ సద్గురు అడణేశ్వర 111వ జయంతి మహోత్సవాన్ని శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల నిలోమ అడణేశ్వర సేవాశ్రమంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

ఇచ్చోడ: విద్యార్థినులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని పింకిషీ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ షాలిని గుప్తా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉర్దూ జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కసావత్‌బిక్కు, ఉపాధ్యాయులు అనిస్‌పాతిమా, యాస్మిన్, విద్యార్థినులు పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మి వ్రతానికి ఆహ్వానం

ఆదిలాబాద్: సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న సామూహిక వరలక్ష్మి వ్రత పూజలకు హాజరుకావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి ఆధ్వర్యంలో గురువారం ఆహ్వాన పత్రికను అందించారు. సమితి సభ్యులు బండారి వామన్, రేణిగుంట రవీందర్, సతీష్, కందుల రవీందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు సోదరభావంతో మెలగాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు సోదర భావంతో మెలగాలని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంగీత అన్నారు. గురువారం కళాశాలలో మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులు రాఖీలు తయారు చేసి విక్రయించారు. కార్యక్రమంలో లెక్చరర్లు శ్రీధరదేవి, సంతోష్, మంజుల, జ్యోత్స్న, శ్రావణి, జగ్‌రాం, సంజీవ్, అరుణ్ కుమార్, రమాకాంత్, చక్రవర్తి, రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



బోథ్: రాఖీ ఆకారంలో విద్యార్థులు



నేరడిగొండ: రాఖీలు కడుతున్న విద్యార్థినిలు



ఆదిలాబాద్‌టౌన్: అధికారికి రాఖీ కడుతున్న చిన్నారి

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలోని భవిత రీసోర్స్ సెంటర్‌లో గురువారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయనకు చిన్నారులు రాఖీ కట్టారు. కార్యక్రమంలో ఐఈడీ కోఆర్డినేటర్ పుష్పవేణి, సెక్టోరియల్ అధికారి తిరుపతి పాల్గొన్నారు.

సాత్నాల: రాఖీ పండుగ సోదరిసోదర భావానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్ అన్నారు. గురువారం జామ్ని పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతి, జయశ్రీ, అనసూయ, లక్ష్మణ్, గంగన్న, పెంటపర్తి ఉష అన్న, పాచ్చిరం పాల్గొన్నారు.

బోథ్: బోథ్, సొనాల మండలాల్లోని పాఠశాలల్లో గురువారం ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. బోథ్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మొక్కలకు రాఖీ కట్టారు. అనంతరం ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థినులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాఖీలు కట్టారు.

నేరడిగొండ: మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌ఎస్, బుగ్గారం(బి) మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం నేరడిగొండ జెడ్పీఎస్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, బుగ్గారం ప్రధానోపాధ్యాయురాలు సునీతలు పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట రమణ, లీలావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మహిళ



ఇచ్చోడ: ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న మహిళ

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌కు మైల సంధ్య అనే మహిళ రాఖీ కట్టారు., బీఆర్‌ఎస్ కార్యకర్త మైల మహేశ్ కాలు విరగడంతో పరామర్శించడానికి వెళ్లిన ఎమ్మెల్యేకు సంధ్య అనే మహిళ రాఖీ కట్టింది. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తిరుమల్‌గౌడ్, గాడ్గే సూభాష్, మహిముద్ పాల్గొన్నారు.

సదాశివ మాస్టార్ సేవలు మరువలేనివి

ఆదిలాబాద్‌టౌన్: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి, రచయిత సామల సదాశివ మాస్టార్ సేవలు మరవలేనివని రిటైర్డ్ ప్రొఫెసర్ సల్ల విజయ్‌బాబు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆవరణలో సత్యసాయి ప్రేమసుధలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామల సదాశివ ఎన్నో రచనలు చేసి సాహితీ పరిజ్ఞానాన్ని ప్రజల్లో పెంపొందించారని గుర్తుచేశారు. ఆయన జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సామల శ్రీవర్ధన్, వీణా, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

భీంపూర్: ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పీర్‌సింగ్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని తాంసి(కె) గ్రామ సమీపంలో అక్రమంగా డంప్ చేసిన ఇసుకను సీజ్ చేశారు. అలాగే మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ అనుమతితోనే ఇసుకను రవాణా చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కైలాస్‌నగర్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ జగదీష్ అగర్వాల్ అన్నారు. ప్రధానీ నరేంద్రమోదీ చేపట్టిన ఏక్ పేడ్ మాకే నామ్ పే పిలుపు మేరకు ఆ సమితి ఆధ్వర్యంలో గురువారం జిలా కేంద్రంలోని హిందీ హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ రాఘవేంద్రనాథ్ యాదవ్, డి.సృజన, పాఠశాల హెచ్‌ఎం లచ్చిరాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆదృశ్యంపై ఫిర్యాదు

- అచూకీ దొరకడంతో ఊపిరి పీల్చుకున్న సిబ్బంది, పోలీసులు



విచారణ చేపడుతున్న పోలీసులు

నార్నూర్: మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని బుధవారం సాయంత్రం నుంచి కనిపించక పోవడంతో ఆశ్రమ పాఠశాల వార్డెన్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఏఎస్సై గణపతి పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. బుధవారం సాయంత్రం వరకు పాఠశాలలో ఉండి, గోడ దూకి బయటికి వెళ్లిపోయిందని పాఠశాల సిబ్బంది తెలిపారు. చుట్టూ పక్కల వెతకడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరుపుతున్న సమయంలోనే విద్యార్థిని క్షేమంగా గుండాల గ్రామంలోని వారి బంధువుల ఇంటి వద్ద ఉన్నట్లు కుటుంబసభ్యుల నుంచి సమాచారం రావడంతో వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లి ఆశ్రమ పాఠశాల వార్డెన్ వనితకు అప్పగించారు. విద్యార్థిని క్షేమంగా ఉండడంతో పాఠశాల సిబ్బంది, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

ఉత్సాహంగా కరాటే శిక్షణ తరగతులు



బాల కేంద్రంలో శిక్షణ పొందుతున్న చిన్నారులు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని బాల కేంద్రంలో ఈనెల 5న ప్రారంభమైన ఉచిత కరాటే శిక్షణ తరగతులు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు 50 మంది వరకు రిజిస్ట్రేషన్ చేసుకోగా, వారికి బాల కేంద్రం సూపరింటెండెంట్ మిట్టు రవి పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. అంతే కాకుండా కర్రసాములో సైతం తర్ఫీ దును ఇస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు శిక్షణ తరగతి లో ప్రవేశం పొందాలనుకుంటే రిజిస్ట్రేషన్ అనంత రం వారికి శిక్షణను అందిస్తామని మిట్టు రవి తెలి పారు.

జవాన్‌కు సన్మానం

బేల: మండలంలోని బాది గ్రామానికి చెందిన ఆకుల మహేందర్ ఆర్మీ జవాన్‌గా పనిచేసి, ఉద్యోగ విరమణ చేసిన ఆయనను గ్రామస్తులు గురురవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దంతెల వినోద్, గ్రామస్తులు బొజ్జ ఉషన్న, సుంకరి శ్రీనివాస్, వజీర్‌ఖాన్, అర్జున్, అవినాష్, దావుద్ ఖాన్ పాల్గొన్నారు.

గంజాయి మొక్క పెంచిన వ్యక్తి రిమాండ్

ఇంద్రవెల్లి: ఇంటి ఆవరణలోగంజాయి మొక్కను పెంచిన వ్యక్తిని గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఇ.సాయన్న తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని మెండపల్లి గ్రామానికి చెందిన కొట్నాక శంకర్ ఇంటి ఆవరణలో గంజాయి మొక్క సాగుచేస్తున్నాడని తనిఖీ నిర్వహించారు. గంజాయి మొక్కను ధ్వంసం చేసి శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జిల్లా ట్రెజరీ అధికారికి సన్మానం



సన్మానిస్తున్న సంఘు బాద్యులు

కైలాస్‌నగర్: తెలంగాణ రిటైర్డు గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా నూతన కార్యవర్గ బాధ్యులు గురువారం జిల్లా ట్రెజరీ అధికారి రామమూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను పూల మాల, శాలువాతో సత్కరించారు. ఎన్నికైన కార్యవర్గ ప్రొసీడింగ్ ఉత్తర్వులు అందజేశారు. సన్మానించిన వారిలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేందర్ మోహనబాబు, కోశాధికారి విలాస్, గంగాధర్, సలీముద్దీన్, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.